క్లుప్తంగా

12న మెగా జాబ్‌మేళా

రామన్నపేట : ఈ నెల 12న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఎంపీటీసీ మడూరి జ్యోతి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పూస బాలకిషన్ తెలిపారు. బుధవారం రామన్నపేట సుభాష్ సెంటర్‌లో జాబ్‌మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎ ఆకవరపు మధుబాబు, జెల్ల వెంకటేశం, నాగయ్య, అక్రం, శంకరయ్య, రోజాలింగం, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊదరి శ్రీకాంత్, ప్రధానకార్యదర్శిగా బాలకృష్ణ, అధికార ప్రతినిధిగా ఎర్ర శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా సుక్క ప్రవీణ్, కార్యదర్శులు దిలీప్, గణేష్, కార్యవర్గ సభ్యులుగా నందగిరి కిరణ్, శ్రావణ్, శ్రీధర్, చాట్ల వెంకటేష్, చింటు, శ్రీశైలం, శివ, శివాజీ, శ్రీకాంత్, వెంకటేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శంకర్, లింగస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీగాయత్రి డిగ్రీ కళాశాల బుధవారం అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి ,స్కిల్ డెవలప్‌మెంట్ నిపుణులు మార్క్‌లూయిస్ హార్ని, భార్గవి, భాస్కర్, సీహెచ్.ఆంజనేయులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో గురువారం చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పలువురు ప్రజా సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహ, చంద్రారెడ్డి, బాలరాజు, అనురాధ, వెంకటేశం, రాజేష్, జయరాములు, ఖాజాఅలీ, రమేష్ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ ప్రమోద్, ప్రత్యూష, యాకూబు, రాజు, గోవిందు, శేఖర్ పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో ఖైతాపురంలో..

చౌటుప్పల్ : మండలంలోని ఖైతాపురం గ్రామంలో బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ గుడ్డేటి యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పారిజాత, వైద్యుడు శశిధర్, కంపెనీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, పంచాయతీకి సంబంధించిన భూములపై విచారణ చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు బాలకృష్ణ, ఏపూరి సతీష్, రవీందర్, బద్రయ్య, యాదయ్య పాల్గొన్నారు.

అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లిలోని జెడ్పీ హైస్కూల్‌లో అదనపు గది నిర్మాణానికి ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేశ్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్, నవీన్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, రహెమద్‌షరీఫ్, ఉపసర్పంచ్ గోపి మనోహర్‌రెడ్డి, నాయకులు ఇంద్రసేనారెడ్డి, ప్రేమ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా హరినాయక్

తుర్కపల్లి : సంత్‌సేవాలాల్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడిగా మాదాపూర్ మాజీ సర్పంచ్ ధరావత్ హరినాయక్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ధరావత ప్రవీణ్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా మాలోత్ రమేశ్‌నాయక్, ధూప్‌సింగ్ నాయక్, తేజావత్ హరినాయక్, కార్యదర్శి సుధాకర్ నాయక్, రామావత్ బిక్షపతినాయక్, కోశాధికారిగా బాలునాయక్, సలహాదారుగా చందర్ నాయక్, హచ్చు, హిరు, వెంకటేశం,రమేశ్, బాలాజీ, నరేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భూక్య రవీందర్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షుడిగా మహేందర్

మోటకొండూర్ : వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడిగా దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన దండు మహేందర్‌ను నియమిస్తూ బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గ్యార నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు

- తుర్కపల్లి పీహెచ్‌సీలో పెరిగిన ఓపీ
- నిత్యం 150 మంది వరకు వైద్య పరీక్షలు
- ఆరు నెలల్లో 46 సాధారణ ప్రసవాలు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



మందులు ఇచ్చే గది

తుర్కపల్లి: చుట్టూ మురుగు, దుర్గంధం.. ఎక్కడపడితే అక్కడ పేరుకున్న చెత్త.. ఒకప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి అంటే ఈ దృశ్యాలే కళ్లముందు కదలాడేవి. కానీ ఇప్పుడు.. ఆ పరిస్థితులు లేవు. ప్రభుత్వ దవాఖానల్లో సైతం సకల సౌకర్యాలు కల్పించి ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల కార్పొరేట్ ఆస్పత్రిని తలపించేలా ప్రభుత్వం వసతులు కల్పించింది. దీంతో ఈ పీహెచ్‌సీకి వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గతంలో రోజుకు 30 నుంచి 50 వరకు ఓపీ ఉండగా ప్రస్తుతం రోజుకు 130 నుంచి 150 మంది రోగులు పీహెచ్‌సీకి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. వారందరికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిత్యం నిర్వహిస్తుడడంతో రక్త, మూత్ర పరీక్షలు చేసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం

పీహెచ్‌సీలో ఆరు నెలల వ్యవధిలో 46మందికి పైగా సాధారణ ప్రసవాలు చేశారు. నార్మల్ డెలవరీలకు వైద్యులు ప్రాధాన్యం ఇస్తుండడంతో చుట్టు పక్కల గ్రామాలు, తండాల నుంచి గర్భిణులు ఈ వైద్య కేంద్రానికే వస్తున్నారు. ఇదిలా ఉండగా పీహెచ్‌సీలో చిన్న పిల్లల స్పెషలిస్టు ఉండడంతో చిన్న పిల్లల ఓపీ పెరిగింది. చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి కూడా చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తే ఈ పీహెచ్‌సీకే వస్తుండడం విశేషం. వారం రోజుల్లో ట్యూబెక్టమీ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారభించనున్నారు.

వైద్య సేవలకు గుర్తింపు

మారుమూల ప్రాంతంలో వైద్య సేవలందిస్తున్న వైద్య కేంద్రాల సందర్శనలో భాగంగా కేంద్ర వైద్య బృందం సభ్యులు నాలుగు నెలల క్రితం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించారు. ఆస్పత్రిలో వసతులు పరిశీలించారు. 86శాతం మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న పీహెచ్‌సీ సెంటర్‌గా గుర్తించి నేషనల్ క్వాలిటీ అస్యూ రెన్స్ స్టాండర్స్ (ఎన్‌క్యూఏఎస్)కు ఎంపిక చేశారు.

ప్రారంభంకానున్న వెల్‌నెస్ సెంటర్లు

మండలంలోని వేల్పుపల్లి, మాదాపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణకు ముగ్గురు డాక్టర్లను ప్రభుత్వం నియమించింది. త్వరలో ఈ వెల్‌నెస్ సెంటర్లను త్వరలో ప్రారంభించనున్నారు. వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభమైతే గ్రామీణ ప్రాంతాల వారికి వైద్యం మరింత చేరువకానుంది.

మంచి వైద్యం అందుతుంది



పీహెచ్‌లో వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. అన్ని రకాల మందులు ఇక్కడే ఇస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రికి కంటే మెరుగైన సేవలు అందుతుండడంతో ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన పీహెచ్‌సీ రావాడానికే ఇష్ట పడుతున్నాం.

– మాదోత్ లక్ష్మణ్, దయ్యబండ తండా

రక్త పరీక్షలు చేస్తున్నారు



ప్రాథమిక వైద్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలందుతున్నాయి. వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. బీపీ, షుగర్ వ్యాధులకు వైద్య కేంద్రంలో మందులు ఇస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా రక్త పరీక్షలు కూడా చేస్తుడడం సంతోషంగా ఉంది.

–గన్నిముక్కల వెంకటచారి, తుర్కపల్లి

మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం



రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. వైద్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నాం. రక్త, మూత్ర పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు ప్రారంభిస్తున్నాం. నార్మల్ డెలివరీలకే ప్రాధాన్యం ఇస్తున్నాం. దీంతో పీహెచ్‌సీ వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

–నర్ర సుధీర్‌రెడ్డి, వైద్యాధికారి

మత సామరస్యానికి ప్రతీక ఉర్సు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మత సామరస్యానికి ప్రతీక ఉర్సు అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలో జరిగిన మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని గంథం సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలాలిచిల్లా దర్గాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, ఆమేర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, జగన్మోహన్, ముజావర్ జానీ, గుత్తా నర్సింహా రెడ్డి, అంతటి రమేష్, రామిని రమేష్, బొక్క మాధవరెడ్డి, సాయి, సంతోష్, మీర్జా బషీర్‌బేగ్, అస్లాంబేగ్, ఇనాయతుల్లాబేగ్, బొడ్డు అల్లయ్య, మన్సూర్‌అలీ, అన్వర్, బడుగు రఘు, బాలగోని శివ, లవనం రాము, మజీద్‌బేగ్, ఫజల్‌బేగ్, షఫీ, కూనూరు ముత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



పాదయాత్రలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

గుండాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని టీపీసీసీ కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మాసాన్‌పల్లి, సీతారాంపురం, వెల్మజాల, కొమ్మాయిపల్లి గ్రామాల్లో బుధవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాలను మోసం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. రైతులను మోసం చేసిన కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. బంగారు తెలంగాణ పేరు చెప్పి గతిలేని తెలంగాణగా మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్‌తో దేశమంతా దోచుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అంతకు ముందు మాసాన్‌పల్లి గ్రామంలో దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాద యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, ప్రజా ప్రతినిధులు రాంరెడ్డి, కె.నరేష్, అనిత, సంగి అలివేలు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ యాదలక్ష్మి, మాజీ ప్రజా ప్రతినిధులు కొలుకొండ యాదగిరి, కేమిడి కృష్ణవేణి, కిసాన్ సెల్ అధ్యక్షుడు మచ్చ నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ అంజయ్య, అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చీమలకొండూరు గ్రామంలో హెచ్‌ఎండీఏ నిధులు రూ. 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అములు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల,జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల కమిటి అధ్యక్షుడు జనగాం పాండు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలి

బీబీనగర్: ఆలయాల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహాదేవ్‌పురం గ్రామం ఎండోమెంట్ పరిధిలో గల అక్కన్న- మాదన్న, శ్రీవేణుగోపాల, ఉమామహేశ్వర స్వామి ఆలయాల నూతన కమిటీ సభ్యులతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు పింగళిరెడ్డి, బొక్క జైపాల్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు ద్వారా నమోదు చేసుకున్న క్లెయిమ్స్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు సత్తయ్య, ఉప్పలయ్య, ఎం.మొగలయ్య, దయాకర్, అంబేద్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

మోత్కూరు : దాతల సహకారం అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, రిటైర్డ్ సీడీపీఓ దంపతులు సూరోజు భాస్కరాచారి, యాదమ్మల కుమారుడు రవికుమార్ జ్ఞాపకార్థం బుధవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం జాతీయ విశిష్ట సేవా పురస్కారం అందుకున్న మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.రవి, మాజీ సర్పంచ్‌లు విజయ్‌భాస్కర్ రెడ్డి, అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, ఝాన్సీరా ణి, స్వప్న, నర్సింహా రెడ్డి, కరుణాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పీపీ దామోదర్‌రెడ్డికి సన్మానం

భువనగిరి : పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దామోదర్‌రెడ్డి జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమయ్యారు. బుధవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను పలు వురు న్యాయవాదులు సన్మానించారు. కార్యక్రమంలో బార్ అ సో సియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి, ఇస్మాయిల్ అ హ్మద్, నర్సింహా యాదవ్, శ్రీధర్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బందికి ..

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎన్‌క్యూఏఎస్‌కు ఎంపిక కావడానికి కృషిచేసిన మండల వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ సుప్రియతో పాటు వైద్య సిబ్బందిని బుధవారం డైర్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ , రఘునాథపురం సర్పంచ్ శ్రవణ్‌కుమార్ నరేష్, రఘురాములు సన్మానించారు.

ఆలయాల నిర్మాణానికి విరాళాలు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో చేపట్టిన హనుమాన్ ఆలయ నిర్మాణానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న బుధవారం రూ.40 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపు రం గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజయనేయ స్వామి ఆలయానికి ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహా రెడ్డి దంపతులు బుధవారం రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన జిల్లాల ఉదయశ్రీ, ఎలిమినేటి పావని, మేకల మమత, మహమ్మద నేహాలకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును బుధవారం సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జయంత్, వెంకట్‌రెడ్డి, రంగ స్వామి, ఎండీ జమాల్, సురేష్‌రెడ్డి, ఉదయ్‌పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు..

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన జక్కుల రవికుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును బుధవారం టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో ఇంటింటికి సీపీఎం

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్‌లో బుధవారం ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, కాసుల నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు

వలిగొండ : విద్యారంగానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని వెళ్లకుండా స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో నాగరాజు, పోలేపాక విష్ణు, చింటూ, చంటి, సాయి పాల్గొన్నారు.

వృద్ధుడిపై కోతుల దాడి

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన వృద్ధుడు ఐరేని నర్సయ్యపై బుధవారం కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. నర్సయ్యను చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురికి జైలుశిక్ష, జరిమానా

తుర్కపల్లి: భూ వివాదం, చీటింగ్ కేసులో మండల కేంద్రంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పిడుగు సత్తయ్యకు ఏడాది జైలు శిక్ష, రూ.3500 జరిమానా, పిడుగు వెంకటేశ్, పిడుగు గణేశ్‌కు 6నెలల జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తూ భువనగిరి జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు బుధవారం తీర్పునిచ్చిందని ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్



అడ్డగూడూరు : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

తుర్కపల్లి: కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రహెమద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఉలిపే మల్లేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొట్టొళ్ల పార్వతమ్మ, మోటే నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, వైద్యులు స్వామి, స్వప్న, వైద్యసిబ్బంది సత్యవతి, రమణ, శ్రీనివాస్, శివ శంకర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల సామిరెడ్డి, ఎంపిటీసీ మెర్రి బాలమ్మ, వంసత ,జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీడీఓ చంద్రమౌళి , మండల వైద్యాధికారి ప్రవీణ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు, స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటోజు శ్రీనివాసాచారి, దోడ యాదిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, నర్సింహ, భిక్షం, రాములు, నర్సింహ, కృష్ణమూర్తి, జంగయ్య కిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్ సూట్స్ అందజేత

భువనగిరి : ఈ నెల 18న బీహార్ రాష్ట్రంలో జరగనున్న అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొననున్న స్థానిక క్రీడాకారులకు బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ట్రాక్ సూట్స్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నద్ది వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, గోపాల్, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న యువకులు

మోత్కూరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని యువత రక్త దానం చేయాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో మాతృ దేవోభవ- పితృ దేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్, సంస్థ ప్రతినిధులు నవీన్, తొంట నరేందర్, తొర్ర ఉప్పలయ్య, కురుమేటి నరేందర్, గుండా రాములు, మోతె విజయ్‌రెడ్డి, బాలరాజు, రాజు, సాయికిరణ్, నాగరాజు, చింటు, నవీన్, నితిన్ పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



భువనగిరిటౌన్ : వేడుకల్లో పాల్గొన్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు కుక్కదువ్వు సోమయ్య, సత్యనారాయణ, రఘుబాబు, ఎంఏ ఏజాజ్, సతీష్, మహ్మద్ నజీర్, బాలరాజు, మహ్మద్ మజహార్, బెండ శ్రీకాంత్, సలావుద్దీన్, రఫియోద్దీన్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దిన్, నర్సిరెడ్డి, మహ్మద్ ఎజాజ్, శివ, మహ్మద్ జానీ, నారసింహ, సురేష్, ఇంతియాజ్, సలీం, నజీర్, మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగ నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, దశరథ, నర్సింహ, కృష్ణ, నర్సింహ, సాయి, ఉదయ్, నారాయణ, ఆఫీజ్, ఖాద్రీ పాల్గొన్నారు.

భూధాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో బుధవారం కుంభం అనిల్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోటే రజిత తదితరులు పాల్గొన్నారు. రేవణపల్లిలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల అనిల్, బండారు ప్రకాష్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు చెరుకు నవీన్ కుమార్, పాండు, నరేష్, శ్రీను, సుధాకర్, జయసూర్య, సందీప్, బిట్ల గణేష్, సోను,మహేష్ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

సంస్థాన్ నారాయణపురం: ఇటీవల తాటిచెట్టు పైనుంచి పడి గాయాలపాలైన కొత్తగూడెం గ్రామానికి పసుల వెంకటయ్యకు తాటి కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15వేల చెక్కును బుధవారం అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ అందజేశారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పోచంపల్లి బ్యాంకు ఏటీఎంకు సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహించిన కస్తూరి సంతోష్‌కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు.పోచంపల్లి బ్యాంకు సిబ్బంది సమకూర్చిన రూ. 50వేలను బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం, సీఈఓ సీతశ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మచ్చ రాజమ్మ, దాయ రాములు ఇటీవల మృతి చెందారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ తరపున మృతుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన బండి సిద్దమ్మ ఇటీవల మృతి చెందింది. బీజేపీ రాష్ట్ర నాయకుడు పట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుడు కన్నెబోయిన విజయ్‌ను బుధవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్‌రాజ్ పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

గుండాల : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని శక్తి కేంద్రాల జిల్లా ఇన్‌చార్జ్ కేతిరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్నర్ సమావేశాలకు ప్రజలందరిని భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, బయ్యని చంద్రశేఖర్, రమేష్, విజయ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి, నాగిరెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం: మండలం కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, లచ్చమగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.